## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్**

**గజ్వేల్, జూన్ 19 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందన్నారు. అధికారంలోకి వచ్చాక రైతులను, ప్రజలను మోసం చేశారని అన్నారు. ఆరు నెలల కాలంలో గృహజ్యోతి పథకం 200 యూనిట్లు, గ్యాస్ రాయితీ 500 తప్ప చేసిందేమీలేదన్నారు. గ్రామాలలో ప్రజా పాలన పేరుతో రసీదులు ఇచ్చి అర్హత ఉన్న వినియోగదారులకు కూడా ఫ్రీ కరెంట్ బిల్లు రావడంలేదని, గ్యాస్‌పై 500 రాయితీ బ్యాంక్‌లో జమ కావడంలేదని, కరెంటు, గ్యాస్ ఆఫీసుల చుట్టూ తిరిగినా కూడా ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బండారు మహేష్, ఉప్పల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## కేంద్ర సహాయ మంత్రిని సన్మానించిన గోదావరి

**రామచంద్రాపురం, జూన్ 19, ప్రభాతవార్త:** కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ను బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజిరెడ్డితో ఘనంగా స్వాగతం పలికి శాలువా, పూలబొకే తో ఘనంగా సన్మానించారు. ఢిల్లీలో సహాయక మంత్రిగా బాధ్యతలు స్వీకరించి సొంత పార్లమెంట్ స్థానమైన కరీంనగర్‌కు బుధవారం వెళుతున్న తరుణంలో శామీర్‌పేట్ లోని బంధావన్ గార్డెన్‌లో ఘనంగా సన్మానించారు.



బండి సంజయ్‌ను సన్మానిస్తున్న గోదావరి



మంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## మంత్రి భట్టిని కలిసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయఖేడ్ టౌన్, జూన్ 19, ప్రభాతవార్త:** ఉప ముఖ్యమంత్రి, ఫైనాన్స్, ప్లానింగ్, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో కలుసుకున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలను, ఇతర అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకం మూలంగా విద్యుత్ సంబంధిత పనులను పట్టించుకోలేదని ఫలితంగా విద్యుత్ లైనింగ్ సమస్యల మూలంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని గుర్తు చేశామన్నారు. సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేసేందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి వివరించారు.

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి
## బండి సంజయ్‌కు ఘనస్వాగతం



సంజయ్‌ని సన్మానిస్తున్న బిజెపి మండల అధ్యక్షులు వెంకటేశం

**కోహేడ/బెజ్జంకి, జూన్ 19, ప్రభాతవార్త :** కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా రెండో సారి భారీ మెజార్టీతో విజయం సాధించి కేంద్ర మంత్రి వర్గంలో హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి సారి కరీంనగర్‌కు వెళ్తున్న బండి సంజయ్‌కి మండల బిజెపి అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం అధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌ని శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. బండి సంజయ్ కరీంనగర్ వెళ్తుండడంతో అయనకు స్వాగతం చెప్పడానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

**బెజ్జంకిలో...**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం మొదటిసారిగా కరీంనగర్‌కు విచ్చేసిన బండి సంజయ్‌కి మండల పరిధిలోని రేగులపల్లిలో రాజీవ్ రహదారిపై బిజెపి శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజమాలను వేసి శాలువాతో సత్కరించారు. పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీని అందించడంతో బండి సంజయ్ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు, నాయకులు బోయినపల్లి అనిల్‌రావు,రమేష్ యాదవ్, వేణు పటేల్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన అహ్మద్‌ఖాన్

**మిరుదొడ్డి, జూన్ 19, ప్రభాతవార్త:** అక్బర్‌పేట-భూంపల్లి మండల తహశీల్దార్‌గా అహ్మద్‌ఖాన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అర్డీఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్‌గా విధులు నిర్వహించారు. బదిలీపై వెళ్లిన జయంత్ స్థానంలో తహశీల్దార్ అహ్మద్‌ఖాన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలందరికి అందుబాటలో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది సమావేశం నిర్వహించారు.

## దరఖాస్తులు ఆహ్వానం

**కొండపాక, జూన్ 19, ప్రభాతవార్త :** తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల హస్టల్‌లో వంటమనిషి సహాయకురాలి పోస్టుకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. వంట మనిషి సహాయకురాలి కోసం దరఖాస్తు చేసుకొనేవారు మండలానిక చెందిన వారై ఉండాలన్నారు. 7వ తరగతి చదివి ఉండాలని, 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను నెల 19 నుండి 23లోపు మోడల్ స్కూల్‌లో హస్టల్ స్పెషల్ అఫిసర్‌కు అందించాలన్నారు. దరఖాస్తు వెంట విద్యార్హత సర్టిఫికెట్‌తోపాటు, నివాస ధృవీరణ సర్టిఫికెట్‌ను జత చేయలన్నారు. మండల్ లెవల్ కమిటీ అధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

**కొండపాక, జూన్ 19, ప్రభాతవార్త :** నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో ఎంతో మంది విద్యార్థుల జీవితాలు అగమయ్యాయని ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నోరు విప్పకపోవడం విడ్డురంగా ఉందని నిరసన వ్యక్తం చేస్తు ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్‌రహదారిపై వెలికట్ట క్రాస్‌రోడ్డువద్ద ప్రధాన మంత్రి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ఎరబోయిన తినేష్ యాదవ్ మాట్లాడుతూ నెషనల్ టెస్టింగ్ ఎజెన్సీని వెంటనే రద్దు చేసి పరీక్షను మళ్ళి నిర్వహించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజిని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేసి బాధిత విద్యార్థులకు న్యాయంచేయాలని కోరారు. పరీక్ష నిర్వహనను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలన్నారు. కార్యక్రమంలో కొండపాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు, యువజన నాయకుడు బట్ట పర్శరాములు, ఎస్సీ సెల్ నాయకుడు మల్లికార్జున్, సోషల్ మీడియా కో అర్డినేటర్ మెరుగు ప్రభాస్, దుద్దెడ మాజీ సర్పంచ్ అరెపల్లి మహదేవ్, అంజయ్య గౌడ్, అలీఫ్, గంగధర్, బ్రహ్మం, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, సనీ ్న, సిద్దులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



మోడి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ**

**నర్సాపూర్ జూన్ 19. ప్రభాతవార్త :**
పేద ప్రజల, మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవాదాయ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం నర్సాపూర్‌లోని సాయికృష్ణా గార్డెన్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే సునీతారెడ్డితో కలిసి ఆమె కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కొండా సురేఖ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పేదింటి ఆడపిల్లలకు ఒక వరంలాంటిదన్నారు. ప్రభుత్వాలు మారిన మంచి పథకాలు అలాగే కొనసాగుతాయని చెప్పారు. నర్సాపూర్‌లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరలో పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో మహిళలు సాధికారత స్వాతంత్ర్యం పొందుతారని అన్నారు. ఈ పథకం కింద పేదింటి ఆడపిల్లలకు లక్షా 116 రూపాయిలు లబ్ధి పొందుతున్నారని ఆమె



కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న మంత్రి కొండాసురేఖ, ఎమ్మెల్యే సునీతారెడ్డి

చెప్పారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ పార్లమెంట్ నాయకులు నీలం మధు, జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పిటీసి బాబ్యానాయక్, నాయకుల సుహాసినిరెడ్డి, రవీందర్‌రెడ్డి, హాబీబ్‌ఖాన్, కమలాపూల్‌సింగ్, హంసీబాయి, సత్యంగౌడ్, మల్లేష్, తహసీల్దార్ కమలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగులను నిర్మూలించి..పిల్లల ఆరోగ్యాన్ని కాపాడదాం

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతనిధి :**
నులి పురుగులను నిర్మూలించి..పిల్లల ఆరోగ్యాన్ని కాపాడదామని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1 సంవత్సరం నుంచి 19 ఏళ్ల కలిగిన 2,38,559 మంది పిల్లలకు ఈనెల 20 నుంచి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో, పాఠశాలల్లో అంగన్ వాడీ కేంద్రాలలో అల్బెండజోల్ మాత్రలు పిల్లలకు స్వయంగా వేయడం జరుగుతుందన్నారు. మాత్రల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అర్హులైన పిల్లలందరికీ అల్బెండజలు మాత్రలు వంద శాతం పిల్లలకు పంపిణీచేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, డిఎంఅండ్‌హెచ్ఓ పుట్ల శ్రీనివాస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయరాణి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసుపత్రి సూపరింటెండెట్లు సాయి కిరణ్, కిషోర్, డిప్యూటి డిఎంహెచ్ఓలు, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రజిని, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వినోద్ బాబ్జి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి...**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
హుస్నాబాద్‌పట్టణంలో ఈనెల 24న యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రత్యేక చొరవతో 60కి పైగా వివిధ కంపెనీలు 5 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు హుస్నాబాద్ పట్టణంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు కనీస విద్యార్హత 7వ తరగతి నుంచి అన్ని రకాల విద్యార్హతలు కలిగిన యువతి, యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలను పొందాలన్నారు.

# పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాల్‌స్వామి**

**సిద్దిపేట రూరల్, జూన్ 18, ప్రభాతవార్త:**
జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులకు గత 9 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలు జూలై 1లోపు చెల్లించాలని లేనియెడల జూలై 2 నుంచి జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెకు దిగుతారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాల్‌స్వామి అన్నారు. గ్రామ పంచాతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించడంతో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో 499 గ్రామ పంచాయతీలలో 2500 మంది కార్మికులు పని చేస్తున్నారని కార్మికులకు గత 9 నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రూ.5 లక్షల బీమా సౌకర్యం, అమలు చేయడంతో పాటు మల్టీపర్పస్



కలెక్టరేట్ ఎదుట అందోళన చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

వర్కర్ విధానం రద్దుచేసి పాత కేటగిరీలను కొనసాగించాలన్నారు. గ్రామాలల్లో తమ అరోగ్యాలను సైతం లెక్క చేయకుండా గ్రామ ప్రజల అరోగ్యాలను కాపాడడానికి కార్మికులు నిరంతరం శ్రమిస్తారని తెలిపారు. కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్‌లో అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు సందబోయిన ఎల్లయ్య, చొప్పరి రవికుమార్, తునికి మహేష్, కొమురయ్య, రాజనర్సు, రాజమల్లు, మల్లయ్య, సమ్మయ్య, నరసింహులు, రవీందర్, కనకయ్య, ఎల్లయ్య, బాబురావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రజల మనిషి

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**పటాన్‌చెరు, జూన్ 19,ప్రభాతవార్త:**
రాహుల్ గాంధీ ప్రజల మనిషని, బిజెపి అరాచక పాలనను ఎండగడుతూ అనునిత్యం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న ఘనత కేవలం రాహుల్ గాంధీకే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కోల్కూరి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు డీసీసీ అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్‌నాయకులు కాటా శ్రీనివాస్‌గౌడ్, నీలం మధుతో కేక్ కట్‌చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. రోగులకు పండ్లను పంపిణి చేశారు. రాహుల్ గాంధీ జన్మదినమైన జూన్19న పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన పిల్లలకు ఒక్కొక్కరికి రూ.10వేలను ప్రకటించారు. బుధవారం జన్మించిన ఒక మగ బిడ్డకు మంత్రి సురేఖ చేతుల మీదుగా 10వేల రుపాయల చెక్కును అందచేశారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లూరు మల్లేష్, చంద్రారెడ్డి, సదర్ మల్లేష్, యూసుఫ్, గుండ్ల మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మండలాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న మంత్రి కొండా సురేఖ



రాధాకిషన్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

## టీచర్ల పదోన్నతుల్లో మిగిలిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

**-టిపిటిఎఫ్ నాయకులు**

**కొల్చారం, జూన్ 19 ప్రభాతవార్త:** ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన టీచర్ల పదోన్నతుల ప్రక్రియ టీచర్లకు తీవ్ర నష్టాన్ని కలిగిచిందని, పదోన్నతుల కోసం ప్రకటించిన ఖాళీల్లో చాలా వరకు ఖాళీలుగానే మిగిలిపోయాయని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరిలు అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటి కంటే ఎక్కువ సబ్జెక్టుల్లో పదోన్నతికి అవకాశం ఉన్న టీచర్లు అత్యధికంగా ఉంటారని, ఏ సబ్జెక్ట్‌లో పదోన్నతికి సిద్ధంగా ఉన్నారో వారి నుంచి సంసిద్ధత తీసుకోకుండా అర్హత ఉన్న అన్ని సబ్జెక్టుల్లో పదోన్నతి కల్పించారన్నారు. ఇప్పుడు వాళ్లంతా ఏదో ఒక సబ్జెక్టులో పదోన్నతి తీసుకోగా మిగిలిన సబ్జెక్టులు ఖాళీ స్థానాలుగానే మిగిలాయని, దీనివల్ల చాలా పాఠశాల్లో ఉపాధ్యాయులు కొరత ఏర్పడనుందన్నారు. పదోన్నతికి అర్హత ఉన్న చాలా మంది ఉపాధ్యాయులు ఆ అవకాశాన్ని కల్పోయారని, పదోన్నతి పొందిన వారు దగ్గర ప్రాంతాలను వదిలి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఈ ఆన్‌లైన్ పదోన్నతుల ప్రక్రియ ఇటు విద్యార్థులకు, అటు ఉపాధ్యాయులు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని, ఆఫ్‌లైన్ ప్రత్యక్ష పద్ధతిలో పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించాలని టీచర్లు వేసిన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ప్రమోషన్లు ఇచ్చినప్పటికీ ఇంకా జ ఇల్లాలో చాలా ఖాళీలు ఉన్నాయన్నారు. ఇది మాత్రమే కాకుండా చాలా తప్పులు దొర్లాయని, ఇంగ్లీష్ సబ్జెక్టులో 17వ స్థానంలో ఉన్న ఒక ఉపాధ్యాయురాలికి పదోన్నతి ఇవ్వకుండా జాబితాలో వెనక ఉన్నవారి ఇచ్చారని, ప్రతి అంశాన్ని డైరెక్టర్ కార్యాలయాన్ని కేంద్రీకృతం చేస్తూ డీఈవో కార్యాలయాల పనిని పరిమితం చేశారన్నారు. ప్రమోషన్లు ఇచ్చినప్పటికీ ఇంచా చాలావరకు ఖాళీలు మిగిలిపోవడంవల్ల విద్యారంగానికి, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నష్టం కలిగిస్తున్నందువల్ల మిగిలిన ఖాళీలను భర్తీ చేయాలని, తప్పులను సరిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఝరాసంగంలో బల్లలు మోసిన విద్యార్థులు

**-ఉపాధ్యాయులపై చర్యలకు గ్రామస్థుల డిమాండ్**



విద్యార్థులచే బల్లలు మోయిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, జూన్ 19, ప్రభాతవార్త:** పలకా బలపం పట్టాల్సిన ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులచే బల్లలు మోయించారు. విద్యార్థులతో కార్మికులు చేసే పనిని విద్యార్థులతో బహిరంగంగా పాఠశాలకు విద్యను అందుకునేందుకు వచ్చిన వారితో బల్లలు మోయించడాన్ని గమనించిన గ్రామస్థులు బాధ్యులపై మండిపడుతున్నారు. విద్యార్థులచే బల్లలు మోయించిన సంఘటన మండలంలోని ఏ మారుమూల గ్రామంలోని పాఠశాలలో అనుకుంటే పప్పులో కాలేసినట్లే. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రమైన ఝరాసంగంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం విద్యను అందుకునేందుకు వచ్చిన విద్యార్థులచే పాఠశాలకు కొత్తగా సరఫరా అయిన బల్లలను తరగతి గదుల్లోకి తెప్పించారు. ఇటీవల ముగిసన బడి బాట కార్యక్రమాల్లో బడి ఈడు విద్యార్థులను (వైనర్లును) పనిలో పెట్టుకుంటే శిక్షార్హులని పదే పదే ప్రచారం చేసిన అధికారులు పాఠశాలలో విద్యార్థులచే బల్లలు మోయించడం నేరం కాదా అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులచే పనులు చేయించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

### పూర్తిస్థాయి వర్షాలు పడిన తర్వాతే విత్తనాలు వేసుకోవాలి

**చేర్యాల (మద్దూరు),జూన్ 19,ప్రభాతవార్త :** పూర్తి స్థాయిలో వర్షాలు పడిన తర్వాతనే విత్తనాలు వేసుకోవాలని మద్దూరు మండల వ్యవసాయ అధికారి బి.రామకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని సలాక్‌పురం, ధర్మారం గ్రామంలో ఇటివల వేసిన పత్తి పంటలను ఏవో పరిశీలించారు. 60 నుండి 70 ఎంఎం వర్షపాతం నమోదు అయిన తరువాతనే విత్తనాలు వేసుకోవాలని అధిక ఉష్ణోగ్రత వల్ల భూమిలో ఉన్న వేడికి విత్తనాలు మొలకెత్తవని అదును పదును చూసి విత్తనాలు విత్తుకోవాలని రైతులకు సూచించారు. పత్తి, వరి, మొక్కజొన్న, కందులు సరిపడ విత్తనాలతో పాటు వివిధ పంటలకు సరిపడే ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని రైతులెవరు ఆందోళన చెందకుండా అవసరమున్నప్పుడు మాత్రమే ఎరువులను కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. ఏవోతో విస్తరణ అధికారి అఖిల్, రైతులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి

**దుబ్బాక, జూన్ 19, ప్రభాతవార్త :** రహదారి పక్కన ఉన్న బావి సమీపంలో మూత్ర విసర్జన్‌కు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అప్పనపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ గంగరాజు కథనం ప్రకారం... అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కుమ్మరి ప్రశాంత్(26) అప్పనపల్లిలో జరుగుతున్న వేడుకల కోసం తమ సే ్నహితుడు నవీన్ వద్దకు శ్రీకాంత్, నాగరాజు, పవన్‌కుమార్‌లతో కలిసి వెళ్లినట్లు తెలిపారు. అప్పనపల్లిలో వేడుకలు ముగిసిన అనంతరం స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో గ్రామ శివారులో ప్రశాంత్ మూత్ర విసర్జనకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడిపోయినట్లు తెలిపారు. బావిలో పడిన ప్రశాంత్ మృతి చెందడంతో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**కంది, జూన్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రం శివారులోని కిసాన్ సాగర్ చెరువులో గుర్తు తెలియని మగ వ్యక్తి శవాన్ని బుధవారం సాయంత్రం గుర్తించినట్లు సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణా ఎస్ఐ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తిస్తే రూరల్ పోలీసు ఠాణా 8712656746కి సమాచారం అందించాలని సూచించారు.


ఎంపిటిసి సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి : ఎమ్మెల్యే

**సిర్గాపూర్, జూన్ 19, ప్రభాతవార్త:** అధికారులు ప్రజలకు ఇబ్బందులు కల్గకుండ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. బుధవారం ఎంపిపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. 5సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న ఎంపిటిసి సభ్యులను ఎమ్మెల్యే అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మధుసూదన్‌రావు, ఎంపిపి ఉపాధ్యక్షులు ప్రయాగ బాయి, ఎంపిటిసి సభ్యులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాలినడక దారి కోసం రోడ్డెక్కిన విద్యార్థులు


ధర్నా చేస్తున్న విద్యార్థులు

**నాగల్‌గిద్ద, జూన్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కరస్‌గుత్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కాలినడక దారి కోసం రోడ్డెక్కి ధర్నా చేశారు. గ్రామం నుంచి పాఠశాలకు వెళ్లే మార్గంలో ఓ రైతుకు చెందిన పట్టా భూమి ఉండటంతో సదరు భూమిలో నుంచి పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది నిత్యం పాట్లు పాడాల్సి (భూమి యాజమానితో) వస్తుండటంతో కాలినడక దారి చూపాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. విద్యార్థులు ధర్నాకు దిగిన విషయం తెలుసుకున్న ఎస్ఐ సిద్దిరాములు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని తెలుసుకుని సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామి చేయడంంతో విద్యార్థులు ధర్నాను విరమించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రరావు, ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని పరిశీలించిన ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సిర్గాపూర్, జూన్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించి రోగులు సంఖ్య, వారికి అందుతున్న సేవలు, మందుల వివరాల గురించి డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని సూచించారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వప్న శంకర్, ఎంపిటిసి సభ్యులు పీరప్ప, మహేవ్వర సేట్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు కృష్ణ, జైరాజన, రవి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం


శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 19, ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ మహరాజ్ పట్టాభిషేక మహోత్సవం హిందూ సామ్రాజ్య దినోత్సవం జేష్ఠశుద్ధ త్రయోదశి బుధవారం రామాయంపేట మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాషాయ ధర్మ ధ్వజాన్ని కట్టి ఆయన హిందూ సమాజం కోసం దేశ రక్షణ, ధర్మ రక్షణ, గోరక్షణ, విదేశీ శక్తులను అంతం చేయాలని తెలిపారు. హిందూ యువత శివాజీ మహరాజ్‌ని స్పూర్తిగా తీసుకొని ధర్మ రక్షణ, దేశ రక్షణలో ముందుండాలని కోరుకుంటున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సంఘ్ కార్యదర్శి పుట్టి మల్లేశం, బిజెపి నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, శంకర్‌గౌడ్, మండల అధ్యక్షుడు దయానందరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి దిలీప్‌కుమార్, నాయకులు దామోదర్‌రావు, యాదగిరిగౌడ్, నాగరాజుగౌడ్, రమాకాంత్, కొడపర్తి నరేందర్, లావణ్య కటికె కార్తిక్, అవినాష్‌రెడ్డి, నరేష్, వంశీసాగర్, గిరి, నాంపల్లి, జగన్, అనిల్, శ్రీను, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జూన్ 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మ్యాకల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారికి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల బిసిసెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్, నాయకులు జుట్టు సుధాకర్, శ్రీనివాస్, కరుణాకర్, లక్ష్మణ్, ఎల్లం, రాజు, స్వామి, డేవిడ్ ఉన్నారు.

## ఎంపి శెట్కార్‌ను సన్మానించిన వీరశైవులు

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 19, ప్రభాతవార్త:** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్‌లను వీరశైవ లింగాయత సమాజ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బసవ మండపంలో బాల్కి పీఠాధిపతి బసవలింగ పట్టదేవరు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు శంకరయ్యసామి, మాణిక్‌రావు పాటిల్, వీరశెట్టి, సతీష్ శెట్కార్, నాగిశెట్టి, శంకర్ పాటిల్, సాగర్ శెట్కార్, కాశీనాథ్ పాటిల్ పాల్గొన్నారు.

**ఎంపిని సన్మానించిన మున్సిపల్ వైస్ చైర్మన్...**

జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్‌కుమార్ శెట్కార్‌ను బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని ఎంపి నివాస గృహంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బుడ్డోల్ల నర్సింలు, వీరశెట్టిలు పాల్గొన్నారు.




చేర్యాలలో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


సిద్దిపేటలో...


గజ్వేల్‌లోని కేసరి హనుమాన్ దేవాలయం వద్ద...


కొండపాకలో...

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**చేర్యాల, జూన్ 19, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను చేర్యాల పట్టణంలో మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నివాసంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్‌చేసి పండ్లు, స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ము నర్సింగరావు, పూర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, ముస్త్యాల కిష్టయ్య, ఆడెపు నరేందర్, రాజేశ్వర్‌రెడ్డి, ఆది శ్రీనివాస్, కాటం శ్రీను, కాటం మల్లేశం, పచ్చిమడ్ల వెంకటయ్య, బందెల మహిపాల్‌రెడ్డి, అంబాల బుచ్చిరాములు, మేడిచెల్మి రాకేష్, బుడిగ రమేష్, కాజా, పాల లక్ష్మినారాయణ, వెలగల దుర్గయ్య, అయితే శ్రీనివాస్, యం.డి జాంగీర్, మల్లిగారి నర్సింహులు, కృష్ణారెడ్డి ఉన్నారు.

### సిద్దిపేటలో...

**సిద్దిపేట రూరల్, జూన్ 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జంగోని శ్రీనివాస్, మోతె కురమస్వామి, గరిపల్లి వెంకటి, బంక చిరంజీవి యాదవ్, మిద్దె ప్రసాద్, దిలీప్, నవీన్, జితేందర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో...**

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు సతీష్, రాకేష్ యాదవ్, గ్యార రఘుపతి, పిట్ల అర్జున్, అనంద్, నితిన్, అశోక్, నరేష్, సద్దాం పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రత్నాకర్‌రెడ్డి, దామోదర్, కృష్ణ, శ్రీనివాస్, పోచయ్య, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, మల్లేశం, వేణు యాదవ్, హరికృష్ణ, రవి, నాగరాజు, ప్రభాకర్, రాములు, బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**-పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు**

**గజ్వేల్, జూన్ 19 (ప్రభాతవార్త):** పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజులు పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భావిభారత ప్రధాని, ఏఐసిసి మాజీ అధ్యక్షుడు, జాతీయ కాంగ్రెస్ లోక్ సభా పక్ష నేత జన్మదినం పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలోని నల్లవాగుగడ్డ కేసరి హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దూరి మల్లారెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్త, న్యాయవాది గోపాల్‌రావు, తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్ రావు, యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నె కృపానందం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండపాక విజయ్, యువజన కాంగ్రెస్ వర్గల్ మండల అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, కిసాన్‌సెల్ అధ్యక్షుడు రాజు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తపేట కరుణాకర్‌రెడ్డి, తలకొక్కుల ప్రేమ్‌కుమార్, క్యాసారం సయ్యద్ బాబా, దావత్ సతీష్, బాలరాజు గౌడ్, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**కొండపాక మండలంలో...**

**కొండపాక, జూన్ 19, ప్రభాతవార్త :** కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం వెలికట్ట క్రాస్‌రోడ్డులో, కుకునూరుపల్లి బస్‌స్టాండ్ వద్ద కేక్ కోసి ఘనంగా జన్మదినం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాబోయే దేశ ప్రధాన మంత్రి అన్నారు. కొండపాక, కుకునూరుపల్లి మండలాల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు, విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, మెరుగు ప్రభాస్, చుక్క యాదయ్య, కందూరి ఐలయ్య, కిష్టారెడ్డి, కాచం నవీన్, నర్సింహచారి, సుధర్శన్‌చారి, మంగోల్ శాహిన్, కోనాయిపల్లి విక్రం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి, జూన్ 19, ప్రభాతవార్త** గత రెండు రోజుల క్రితం తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మిర్యాల శ్రీను ద్విచక్రవా హనంపై అదుపుతప్పి బోల్తా పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి బిజెపి రంగారెడ్డి జిల్లాకార్య దరి ్శ శాలమోని పాండుప్రసాద్ సహకారంతో మిర్యాల శ్రీను భార్యకు అం దజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షుడు ఈసరి శ్రీకాంత్ బొల్లా శ్రీనివాసులు స్థానిక నాయకుల తదితరులు పాల్గొన్నారు.

### ఓం శ్రీస్వామియే శరణమయ్యప్ప

**నందిగామ, జూన్ 19, ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి బిఆర్ఎస్ సీనియర్ నేత షాద్‌నగర్ మాజీ ఏఎంసి చైర్మన్ వంకాలయ నారాయణరెడ్డి బుధవారం గురుస్వామి శ్రీ గిరీష్ నాయర్ కు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అయ్యప్ప అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి తన వంతు ఉడత భక్తిగా విరాళం అందజేసే భాగ్యం రావడం తన ఊర్వ జన్మసుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంకాయల రాంరెడ్డి బుర్రి కృష్ణారెడ్డి జిల్లెల్ల బాల్‌రెడ్డి

### రోటరీ క్లబ్ వారి సంస్థల సేవలు భేష్

**కేశంపేట, జూన్ 19, ప్రభాతవార్త** కేశంపేట మండలపరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ వారి సౌజన్యంతో లైబ్రరీ ప్రాజెక్టులో భాగంగా కేశంపేట మండలంలోని 21 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు లైబ్రరీ రాక్స్ మరియు బుక్స్ డొనేట్ చేయడం జరిగింది. గతంలో ఆరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లకు ఇదే విధంగా అందించడం జరిగింది. మొత్తం గా మండలంలోని 27 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు రోటరీ క్లబ్ భాగ్యనగర్ వారు డొనేట్ చేయడం జరిగింది. కేశంపేట మండల ఏంఇవో మనోహర్ ఆధ్వర్యంలో జరిగినఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కేశంపేట జడ్పిటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోటరీ క్లబ్ భాగ్యనగర్ వారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్ యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ ప్రెసిడెంట్ మధులేటి సెక్రటరీ ఆదినారాయణ ట్రెజరర్ జిస్‌రెడ్డి బండబాల్‌రెడ్డి హరికొల్లా రెడ్డి శ్యామ్‌రెడ్డి సతీష్‌రెడ్డి మహీధర్‌రెడ్డి రమణ సభ్యులు కేశంపేట మండల ఎంఈవో మనోహర్ పాల్గొన్నారు.

### విద్యాశాఖకు తక్షణమే మంత్రిని నియమించాలి

**జిల్లా యువమోర్చా అధికార ప్రతినిధి కూతురు మహేందర్**

**షాబాద్, జూన్ 19, ప్రభాతవార్త :** విద్యాశాఖకు తక్షణమే మంత్రిని నియమించాలని బీజేవైఎం రంగారెడ్డి జిల్లా యువమోర్చా అధికార ప్రతినిధి కూతురు మహేందర్ డిమాండ్ చేశారు. బుదవారం షాబాద్ లో ఆయన మాట్లాడుతూ....విద్యాసంస్థలు ప్రారంభమైనప్పటికి విద్యా శాఖకు మంత్రిని నియమించకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలన చేతగానితనం అని ఎద్దేవా చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖకు మంత్రిని నియమించాలన్నారు.

ఎన్ని కల్లో కల్లబొల్లి కబుర్లు, మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిం చారు. విద్యార్థులకు దిశానిర్దేశం చేయాల్సిన ఆ శాఖకు మంత్రి లేకపో వడం వల్ల సమయాను కూలంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నా రని వెల్లడించారు. రానున్న రోజుల్లో అన్ని పరీక్షలు నిర్వహించడంతో పాటు పలు రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలను పటిష్టంగా నిర్వ హించా ల్సి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా విద్యాశాఖకు తక్షణమే మంత్రి నియమించి ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఘనంగా ఆంజనేయ స్వామి

### దేవాలయం వార్షికోత్సం

**తలకొండపల్లి, జూన్ 19, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం శ్రీఆంజనేయ స్వామి నవదేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి కుం కుమ అర్చన మనుమాన్ చాలీసా హోమం, వెంకటేశ్వర స్వామి కల్యాణం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ హాజరైన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు యాదగి రి నర్సింఎహయ్య శాస్త్రి ఆలయ కమిటీ అధ్యక్షుడు కూన శ్రీను పిఎసిఎస్ వైస్‌చై ర్మన్ కూన రవి ఎంపిటిసి అంబాజీ నరేందర్ గౌడ్ గోపాల కృష్ణ విష్ణువర్ధన్ యాదవ్ విజయ్‌కుమార్ సంతోష్ రాజు గుప్తా రాజేందర్‌రెడ్డి సుధాకర్ ఖేఖర్ రెడ్డి విజయ్ యాదవ్ శ్రీను మణికంఠ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆమనగల్లు ఎంపీడీఓగా మాధూరి

**ఆమనగల్లు, జూన్19, ప్రభాతవార్త:** ఆమనగల్లు ఎంపీడీఓగా కుసుమా మాధురి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఫారూక్ హుస్సేన్ పదవి విరమణ చేయడంతో తలకొండపల్లి మండల ఎంపీడీఓ శ్రీకాంత్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రభుత్వం పూర్తి స్థాయి ఎంపీడీ ఓను నియమిస్తూ ఎస్ఈఆర్‌పీ హైదరాబాద్ ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేస్తున్న కుసుమ మాధురిని ఆమనగల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బదిలీ చేసింది. పదవి బాధ్యతలు స్వీకరించేందుకు విచ్చేసిన నూతన ఎంపీడీఓను కార్యా లయ సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సత్కరించింది. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, అధికారులు శ్రీలత, ఏఈ కృష్ణయ్య, సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్నలత, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి, జూన్19, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో ఆవులుదాస్‌రాములు గౌడ్ బుధవారం మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామ గౌడ సంఘం సభ్యుల ద్వారా తెలుసుకున్న తాలుకా మండల గౌడ సంఘం నాయకులు వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు హార్థి క సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు బత్తుల బాల కుమార్ గౌడ్ తిరుణి విష్ణుగౌడ్ గంగా నరసింహగౌడ్ ముకురాల అశోక్‌గౌడ్ ఆయిలి తిరుపతి గౌడ్ వెంకట్‌గౌడ్ కొండల్‌గౌడ్ జంగయ్య గౌడ్ మాచెందర్ గౌడ్ రాఘవేందర్‌గౌడ్ మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

**బంట్వారం, జూన్ 19 (ప్రభాత వార్త):** ఈనెల 23న వికారాబాద్ లో నిర్వహించే మెగా జాబ్ మేళాన ు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాములు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుద్యోగులు పదవ తరగతి పైబడి పీజీ స్థాయి వరకు చదివిన నిరుద్యో గులుగా ఉన్నవారు ఈ మెగా జాబ్ మేళాకు హాజరు కావాలని ఆయన చెప్పారు. ఇందులో వివిధ కంపెనీలకు చెందిన ఉద్యోగాల ు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. యువతీ యువకులు తమ బయోడేటా ఒరిజినల్ సర్టిఫికెట్లతో 23న వికారాబాద్ గౌలికర్ ఫంక్షన్ హాల్ లో హాజరు కావాలని తెలియజేశారు. ఇందులో ఎంపికైన వారికి ఆయా రంగాలలో ఆసక్తి మేరకు ఉద్యోగాలు కల్పిస్తారని పేర్కొన్నారు.


హోటల్‌ను తనిఖీ చేస్తున్న ఫుడ్ ఇన్స్‌పెక్టర్

### ఫుడ్ సేఫ్టీపై నిర్లక్ష్యం వద్దు-కల్తీ చేస్తే కఠిన చర్యలు

**-ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్**

**సంగారెడ్డి టౌన్, జూన్ 19, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని ఫైన్ బావర్సి హోటల్, స్నాక్ కింగ్ (కరాచి బేకరి)లను ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ధర్మేందర్ తన బృంధం సభ్యులతో కలసి బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నాసిరకం ఆహార పదార్థాలను, తారీఖు ముగిసన ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హోటల్, రెస్టారెంట్ బేకరి నిర్వాహకులకు హెచ్చరించారు.

### ప్రభుత్వ కళాశాలలో చేరితే ఉచిత పాఠ్యపుస్తకాలు

**రామాయంపేట, జూన్ 19, ప్రభాతవార్త :** రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని కళాశాల ప్రన్సిపాల్ కృష్ణారెడ్డి చెప్పారు. బుధవారం కళాశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ అనుభవం గల అధ్యాపకులచే విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. ప్రతి సబ్జెక్టుకు అనుభవం గల అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. కళాశాలలో అన్ని రకాల వసతులు, విద్యార్థులకు కల్పించడం జరగుతుందన్నారు. కళాశాలలో జనరల్ కోర్సులతో పాటు వృత్తివిద్య కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఆయన చెప్పారు. ప్రతి గ్రూపులో పరిమితి స్థాయిలో సీట్లు మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు. 10వ తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని ఈ సందర్భంగా కోరారు. తెలుగుతోపాటు ఇంగ్లీష్ మీడియం కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

### అధిక సాంద్రత పత్తి సాగుతో లాభాలు

**-మండల వ్యవసాయాధికారి వసంతరావు**

**జగదేవ్‌పూర్, జూన్ 19 (ప్రభాతవార్త):** రైతులు ఎర్ర నేలల్లో అధిక సాంద్రత పద్దతిలో పత్తిని సాగు చేసినట్లయితే ఎక్కువ దిగుబడి వచ్చి లాభాలు గడించవచ్చని మండల వ్యవసాయాధికారి వసంతరావు అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో రైతు సాగుచేసిన పత్తి పంటను కెవికె పర్యవేక్షణ అధికారులు సంతోష్, నాగరాజులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ వసంతరావు మాట్లాడుతూ రైతులు ఎర్ర నేలల్లో పత్తి పంట సాగు వరుసకు వరుసకు మధ్య దూరం 90 సెంటీమీటర్లు, మొక్కకు మొక్కకి మధ్య 15 సెంటీమీటర్ల దూరం ఉండేలా విత్తుకోవాలని, ఈ పద్ధతికి రాశి కంపెనీ వారి రాశి స్విఫ్ట్ (ఆర్‌సిహెచ్-929) అనే రకాలు అనుకూలమని అన్నారు. ఈ పద్ధతిలో సాగు చేసిన రైతులు విత్తన కొనుగోలు బిల్లులను భద్రపర్చుకోవాలని, ప్రభుత్వం ద్వారా ఎకరానికి రూ. 6700 ప్రోత్సాహం కింద అందజేస్తుందని తెలిపారు. ఈ పంట సాగు ప్రభుత్వ కెవికె అధికారుల సూచనల మేరకు సాగు చేసినట్లయితేనే ప్రభుత్వం అందించే ప్రోత్సాహం పొందవచ్చని అన్నారు. అధిక సాంద్రత పత్తి సాగు పద్దతి వర్షాధార భూముల్లో మాత్రమే విత్తుకోవాలని, నల్ల రేగడి భూములు, డ్రిప్ ఇరిగేషన్ ఉన్న భూములు ఈ పద్దతికి అనుకూలం కావన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి పి.మమల, రాశి సీడ్స్ కంపెనీ ప్రతినిధి మనోజ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

### చేతిరాత పుస్తకాలు, క్రీడా సామాగ్రి అందజేత

**మర్కుక్, జూన్ 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలోని 189 మంది విద్యార్థినీ, విద్యార్థులకు స్టార్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గాయత్రి రాముగౌడ్ దంపతుల కుమార్తె సాన్విక పుట్టినరోజు పురస్కరించుకొని తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చేతిరాత పుస్తకాలు, క్రీడా సామాగ్రిని స్థానిక మాజీ సర్పంచ్ దుద్దెడ రాములుగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ రాధాకృష్ణ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగడికిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు బాల్‌రెడ్డి, నగేష్, సురేష్, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, హారిక, నవీన పాల్గొన్నారు.

### రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న రేవంత్‌రెడ్డి

**-మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్**

**గజ్వేల్, జూన్ 19 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మంచి ప్రజా పాలన అందిస్తుందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద రాహుల్‌గాంధీ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించారని, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఆరు నెలలకే రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రైతు మాఫీతో పాటు పెన్షన్ల పెంపు లాంటి కార్యక్రమాలు పూర్తి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ రంగారెడ్డి, వేలూరు భాస్కర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, అజ్గర్, వంటేరు నరేందర్‌రెడ్డి, ముత్యాలు, సాజిద్‌బేగ్, సర్దార్‌ఖాన్, మేదినిపూర్ శ్రీనివాస్‌రెడ్డి, బంగారురెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, శివారెడ్డి, మోహన్, సమీర్, శ్రీకాంత్, సుదర్శన్, జకీర్, అంజి, అజహర్, ఎం.డి.షరీఫ్, గుండు లక్ష్మణ్, వెంకట్‌గౌడ్, సుభాష్‌చంద్రబోస్, అంజద్, నాగరాజు, కొనమైన కన్నాయాదవ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్, బిఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య రగులుతున్న వార్

**సిద్దిపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో జరిగిన సంఘటనపై విచారణ చేసిన మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**


మున్సిపల్ కార్యాలయం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపాలిటీలో ఈ నెల 10న నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణిల మధ్య జరిగిన సంఘటన విషయమై మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం విచారణ చేసినట్లు సమాచారం. మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో వేదికపై చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణిలు కూర్చున్నా తర్వాత మున్సిపల్ కమిషనర్ ప్రొటోకాల్ ప్రకారం వేదికపై కూర్చోవద్దని కిందికి దిగి అధికారులతో పాటు కూర్చోవాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు పట్టుబట్టడంతో చేసేదేమిలేక కమిషనర్ ప్రసన్నరాణి వేదికపై నుంచి దిగి అధికారుల ముందు కూర్చి వేసుకొని కూర్చున్న విషయం తెలిసిందే. మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో బిఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు మహిళ కమిషనర్ అని చూడకండా తనను కావాలనే అవమానపర్చేలా వ్యవహారించారన్న అవేదనతో కమిషనర్ మరుసటి రోజు సెలవుపై వెళ్లి మున్సిపల్ సీడిఎంఎకు తన గోడును విన్నవించినట్లు సమాచారం. ఈ క్రమంలో సీడిఎంఎ సిద్దిపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో జరిగిన సంఘటనపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్(అర్‌డి) శ్రీనివాస్‌రెడ్డిని అదేశించారు. దీంతో అయన బుధవారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని కౌన్సిలర్లు, మున్సిపల్‌లోని అన్ని విభాగాల అధికారులు, చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్‌తో వేర్వేరుగా మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో జరిగిన సంఘటనపై అరా తీసినట్లు సమాచారం. నివేదికను అర్‌డి శ్రీనివాస్‌రెడ్డి సిడిఎంఎకు విన్నవించను న్నట్లు సమాచారం.

**ఈ కమిషనర్ మా కొద్దు**

**తీర్మానం చేసి పంపడానికి బిఆర్ఎస్ కౌన్సిలర్ల రంగం సిద్దం..?**

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న ప్రసన్నరాణి మాకొద్దు అంటూ బిఆర్ఎస్ కౌన్సిలర్లు తీర్మాణం చేసి మున్సిపల్ సీడిఎంఎ, అర్‌డికి వినతి పత్రం అందజేయడానికి రంగం సిద్దం చేసినట్లు తెలుస్తుంది. ఈ మేరకు బిఆర్ఎస్ కౌన్సిలర్లు తీర్మాణ పత్రంపై సంతకాలు సైతం చేసినట్లు సమాచారం. సర్వసభ్య సమావేశంలో గౌరవ కమిషనర్ సాంప్రదాయ ప్రకారం కమిషనర్లు, అధికారులందరూ ఎక్కడ కూర్చోవాలో అక్కడ కూర్చోమని చెప్పడం జరిగిందని..దీనికి కమిషనర్ సభ్యులను అగౌరవపరుస్తూ నానా దుర్బాషలాడినట్లు తీర్మాణంలో పేర్కొనట్లు తెలుస్తుంది. వైస్ చైర్మన్‌ను సైతం వేదికపై కూర్చోవొద్దని కింద కూర్చోవాలని వ్యాఖా ్యలు చేశారని.. గతంలో సిద్దిపేటకు వచ్చిన అవార్డులు పైసలు పెట్టి కొనుకున్నారని సభ్యులను అ గౌరవపరిచినట్లు తీర్మాణంలో పేర్కొనట్లు తెలుస్తుంది. కమిషనర్ వచ్చినప్పటి నుంచి ప్రజా సమస్యలపై ఫోన్ చేస్తే పట్టించుకోవడం లేదని హరిత హారంలో నాటిన మొక్కలను 15 యేండ్లు నుంచి కాపాడుతుంటే చెట్లను నరికిన కమిషనర్ పట్టించుకోవడం లేదని పేర్కొనట్లు సమాచారం. ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఇంటి నిర్మాణాల అనుమతులలో అవకతవకలకు పాల్పడుతుందని కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడానికి రంగం సిద్దం చేసినట్లు సమాచారం. సిద్దిపేటలో మున్సిపల్ కమిషనర్, బిఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య జరుగుతున్న వార్ ఎటు దారి తీస్తుందో వేచి చూద్దాం.



రక్తదాన శిబిరంలో రక్తదాతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**పాపన్నపేట, జూన్ 19, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. ఏఐసిసినేత, ఎంపి రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని లక్ష్మీనగర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రక్తదానశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రక్తదాతలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతులు తరుచూ రక్తదానం చేయాలన్నారు.

**ప్రణయ్ బాధ్యత నాదే...**

ఇటీవల అప్పులబాధతో కొత్తపల్లిలో ఆత్మహత్య చేసుకున్న టప్ప మల్లేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే రోహిత్‌రావు పరామర్శించారు. మల్లేష్ కుమారుడు ప్రణయ్ బాధ్యతను(చదువు ఆర్థిక వనరులు) తానే తీసుకుంటానని కుటుంబ సభ్యులకు బరోసా ఇచ్చారు. లక్ష్మీనగర్‌లో ఇటీవల గయపడిన టీటో ఎలమంచలి రంగయ్యలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంతప్ప, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా హజ్రత్ సయ్యద్ షా ఫక్రుద్దీన్ ఉర్సు



హజ్రత్ సయ్యద్ షా ఫక్రుద్దీన్ ఉర్సు ను నిర్వహిస్తున్న దృశ్యం

**మునిపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లికార్జునపల్లిలో హజ్రత్ సయ్యద్ షా ఫక్రుద్దీన్ ఖాద్రి ల్లా హుస్సేని కిబ్ల ఆర్‌హెచ్ 284వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండగను పురష్కరించుకుని ప్రతి సంవత్సరం గ్రామంలో గంధం ఉరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం ఆచారంగా మారింది. కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రికి డప్పు చప్పుళ్ల మధ్య ఆటపాటలు ఆడుతూ గ్రామంలోని పురవీధుల గుండా ముస్లిం సోదరులు గంధాన్ని ఉరేగింపుగా దర్గా వరకు బుధవారం తెల్లవారు జాము వరకు నిర్వహించారు. కార్యక్రమంలో సజ్జద్ సనీన్, సయనయద్ లతీఫ్ ఉద్దీన్ ఖాద్రి, ఆలన హుస్సేని, బంద నవాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి సురేష్‌శెట్కార్‌కు సన్మానం



ఎంపీ సురేష్‌శెట్కార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

**నారాయణఖేడ్, జూన్ 19 ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్‌కు ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి, సోదరుడు పి.సుధాకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణఖేడ్‌లో ఎంపీ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఎంపీ సురేష్‌శెట్కార్ నివాస గృహంలో పుష్పగుచ్ఛం అందజేసి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుదాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ సురేష్‌శెట్కార్ రెండుసార్లు జహీరాబాద్ ఎంపీగా భారీమెజార్టీతో గెలుపొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పండరిరెడ్డి, గుండేరావు, శంకర్‌ముదిరాజ్, నారాయణఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు తాహేర్‌అలీ, జానిపటేల్, కొండల్‌రెడ్డి, వీరన్న, అంజిరెడ్డి, శివారెడ్డి, సాయిరెడ్డి, ఫయాజ్, అల్లాబుకాష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ విద్యార్థినికి బంగారు పతకం



విద్యార్థిని అభినందిస్తున్న జెఎన్టీయూ ప్రిన్సిపాల్ నరసింహ దృశ్యం

**పుల్కల్, జూన్ 19, ప్రభాతవార్త:** జేఎన్టీయూ కళాశాల విద్యార్థిని బంగారు పతకాన్ని అందుకున్నారు. కళాశాలలో మొదటి సంవత్సరంలో విద్యను అందుకుంటున్న పడకంటి పవిత్రాచారి బెంగళూరులో నిర్వహించిన ఖేలో ఇండియా క్రీడలలో ఉషా ఉమెన్స్ లీగ్‌లో పాల్గొని ప్రతిభ చాటి బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది. బంగారు పథకాన్ని అందుకున్న విద్యార్థిని పవిత్రా చారికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యజీ నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య పై రాఘవేంద్రరావు, మెకానికల్ విభాగాధిపతి ప్రసన్న లక్ష్మీలు ప్రత్యేకంగా అభినందించారు. పథకాలు మరెన్నో కైవసం చేసుకోవాలని విద్యార్థిని పవిత్ర చారికి ఆశీర్వదించారు.

## గీతంలో ఎఫ్‌పిజిఏలు వాటి సామార్థ్యాలపై కార్యశాల

**పటాన్‌చెరు, జూన్ 19, ప్రభాతవార్త:** హైదరబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఈఈసీఈ విభాగం ఈ నెల 27,28 తేదిలలో ఎఫ్‌పిజీఏలు వాటి సామార్థ్యాన్ని అర్థం చేసుకోవడం అనే అంశంపై రెండు రోజుల ప్రయోగాత్మక కార్యశాల నిర్వహించనుంది. ఫీల్డ్- ప్రోగ్రామబుల్ గెట్ ఆరెస్(ఎఫ్‌పిజిఎ)పై అధ్యాపకులు పరిశోధకులకు సమగ్ర అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు వర్క్ షాప్ నిర్వాహకుడు ప్రొఫెసర్ ప్రశాంత ఆర్.ముడిమేల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో ఎఫ్‌పిజిఎ ఆర్కిటెక్చర్, డిజైన్ మెథడాలజీలు, ప్రోగ్రామింగ్ టెక్నిక్‌పై దృషి సారించే సిద్దాంతిక సెషన్‌తో పాటు ప్రాక్టికల్ ల్యాబ్‌లు ఉంటాయన్నారు. సిగ్నల్ ప్రాసెసింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, కృత్రిమ మేథతో సహ వివిధ రంగాలలో ఎఫ్పీజీఏల, బహుముఖ: అనువర్తనాలను అన్వేషించే అవకాశం ఇందులో పాల్గొనేవారికి ఉంటుందని కన్వీనర్ తెలిపారు. ఇందులో పాల్గొనే వారికి వాస్తవ ప్రపంచ కేస్ స్టడీస్, ప్రాజెక్టుల ద్వారా కోర్టవల్ టెక్నాలజీస్ నిపుణులు మార్గ నిర్దేశనం చేస్తారని, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి ఎఫ్‌పిజిఏల సామార్థ్యాన్ని ప్రదర్శిస్తారని పేర్కొన్నారు.

ఈ వర్క్ షాప్ అధ్యాపకులు, పరిశోధక పీజీ విద్యార్థులు పాల్గొనవచ్చని, కార్యశాల విజయవంతంగా పూర్తయ్యాక వారందరికి ప్రశంసా పత్రాలను బహుకరిస్తామని తెలిపారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు ఈ నెల 24వ తేదిలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సీట్లను పరిమితంగా ఉన్నందున ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాల కోసం ప్రొఫెసర్ ప్రశాంత ముడిమేలను సంప్రదించాలని ఆయన కోరారు.

# ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి

### ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్

**నాగల్‌గిద్ద, జూన్ 19, ప్రభాతవార్త:** ప్రజల అవసరాలు తీరేలా అధికారులు విధులు నిర్వహించాలని ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ అన్నారు. బుధవారం ఎంపిపి అధ్యక్షురాలు మోతిబాయి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్ మాట్లాడుతూ విద్యుత్ కోతలు లేకుండా అధికారులు పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేయాలని ఎంపిటిసి సభ్యులు పండరి నాథ్ వినతిమేరకు అధికారులకు ఎంపి సూచించారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఆరోగ్యం బాగుండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు, సలహాలు అందిస్తూ పంటదిగుబడి అధికంగా వచ్చేలా పంటల యాజమాన్య పద్దతులు వివరిస్తూ ఉండాలని, విత్తనాల కొరతలేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శంకరయ్య స్వామి, మాజీ జడ్పీటిసి సభ్యులు రూప్ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, ఎంపిడిఓ రాజశేఖర్ కవ్‌లాస్, జడ్పీటిసి రాజు రాథోడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, ఎంపిటిసి పండరి నాథ్, రమేష్, పిఆర్ ఏఈ రాకేష్, వ్యవసాయ, వైద్య అధికారులు, కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌పాటిల్, మాణిక్‌రెడ్డి, శరణప్ప, నారాయణ జాదవ్, శాంతయ్య స్వామి, శంకర్ పాటిల్, రహీమ్, పండరి, సర్నింగ్ పాటిల్, మారుతి, సంతోష్‌పాటిల్, విజయ్‌కుమార్ స్వామి, బిఎస్ వీర్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.




మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్



ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## ట్రైబల్ స్కూల్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్, జూన్ 19, ప్రభాతవార్త:** మండలంలోని ట్రైబెల్ వెల్ఫేర్ స్కూల్, కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలకుగురికాకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యార్థులకు ఏ అవసరాలు ఉన్నా తన దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మధుసూదన్‌రావు, ఎంఈఓ శంకర్, మాజీ సర్పంచ్ స్వప్నశంకర్, మహేశ్వర్‌సేట్, ప్రధానోపాధ్యాయులు, ఏపిఓ బస్వరాజ్, ఎంపిపి మహిపాల్‌రెడ్డి, నాయకులు సాబేర్, హన్మండ్లు, పెంటయ్య, గౌతమ్, మంగలి రావి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్దంగా పటాన్‌చెరు డివిజన్ అభివృద్ధి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు డివిజన్ కాలనీలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, జూన్ 19, ప్రభాతవార్త:** పటాన్‌చెరు డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం వివిధ కాలనీలో ఆయన పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలలో అంతర్గత మురుగు నీటి కాలువల సమస్య ఉందని, పరిష్కారానికి నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు. మార్కెట్ రోడ్డులో నిర్మిస్తున్న మీట్ మార్కెట్ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని స్మశాన వాటికలను పరిశీలించి వాటి అభివృద్ధికి పలు సూచనలు చేశారు. గత ప్రభుత్వ హాయంలో శంఖుస్థాపన చేసిన డివిజన్ కార్యాలయం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ అభివృద్ధిలో ప్రజల భాగస్వాములు కావాలని, స్వచ్ఛ పటాన్‌చెరు కోసం ప్రతి ఒక్కరు సహకారం అందించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ కుమార్ యాదవ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్‌ఎంసీ డీప్యూటీ కమిషనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**పోచమ్మతల్లి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ ఎస్సీ కాలనీలోగల పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి భాగ్యలక్ష్మీరెడ్డి

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎంపిపి

**చిన్నశంకరంపేట, జూన్ 19, ప్రభాతవార్త:** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ సమావేశంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, బోరు మోటార్లు పాడైతే ట్యాంకర్‌ల ద్వారా నీటిని ప్రజలకు అందించాలన్నారు. గ్రామాలలో పారిశుద్ద కార్మికులకు ఏడునెలలుగా సొంత డబ్బులతో వేతనాలను చెల్లిస్తున్నామని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు మౌళిక వసతులపై వారితో చర్చించారు. మండలంలో నెలకొన్న సమస్యలు, నిధుల కేటాయింపులపై మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు దృష్టికి తీసుకెళ్తామని, సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యలకు పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఎంపీవో కరిముల్లా, ఉప తహసీల్దార్ మహేందర్‌గౌడ్, మండల వైద్యాధికారి సాయి సింధూ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి సింధూ, నిఖిల, పశువైద్యాధికారి గీతా మాలికలు పాల్గొన్నారు.

## బాలకిషన్‌కు ఘన నివాళులు

**నిజాంపేట(ఖేడ్), జూన్ 19 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నిజాంపేటకు చెందిన బిఆర్‌ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ బాల్‌కిషన్ దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి హాజరయ్యారు. బుధవారం నిజాంపేటలోగల వారి స్వగృహంలో దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని బాల్‌కిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ ఉపాధ్యక్షులు సాయిరెడ్డిపటేల్, నారాయణఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేశ్వర్, జడ్పీటీసీ సభ్యులు లక్ష్మీరవిందర్‌నాయక్, కుర్మ సంగం నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్‌గొండ, మునిగేపల్లి తాజా మాజీ సర్పంచ్ నవాబ్‌పటేల్, గ్రామస్థులు కిష్టారెడ్డి, మక్బూల్, హైమద్ పాల్గొన్నారు.

## వేతనాలను తక్షణమే చెల్లించాలి

**చిన్నశంకరంపేట, జూన్ 19, ప్రభాతవార్త:** వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయా గ్రామాల పంచాయతీ పారిశుధ్య కార్మికులు బుధవారం ఎంపీడీవో దామోదర్‌కు వినతిపత్రం అందించారు. నాలుగైదు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పాలానాధికారి దృష్టికి తిసుకెళ్తామని ఎంపీడీవో తెలిపారు.



ఎంపీడీవో దామోదర్‌కు వినతి పత్రం ఇస్తున్న పారిశుద్ధ కార్మికులు

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**నిజాంపేట (ఖేడ్), జూన్ 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జంభికుంట గ్రామంలో బుధవారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రఘుపతిరెడ్డి తదితరులు కలిసి జన్మదిన కేక్‌ను కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ భావిభారత ప్రధాన రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే దేశం అభివృద్ధిలోకి వెళుతుందన్నారు. అనంతరం కేక్ చేసి కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం నర్సింహరెడ్డి, ఎం.జగ్గారెడ్డి, పి.నర్సింహరెడ్డి, జె.అంజిరెడ్డి, పి.సదానందరెడ్డి, పి.సాయిరెడ్డి, పి.నర్సింలు, ఎన్.మోహన్, కె.శ్యామ్, జి.దుర్గేష్, జి.ప్రభాకర్, ఎస్.పోచయ్య, జంభికుంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కంగ్టిలో...**

**కంగ్టి, జూన్ 19 ప్రభాతవార్త:** మండలకేంద్రంలో బుధవారం పీఏసీఎస్ చైర్మన్ మారుతిరెడ్డి, పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌పాటిల్ కాంగ్రెస్‌నాయకుల ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రాహుల్‌గాంధీ కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భూమరెడ్డి, చెన్న బసవ, జగదీస్‌పాటిల్, మానిక్ పాటిల్ సంతోష్‌పాటిల్, కుపేందర్‌రెడ్డి, సంతోష్ పట్నా, మొగులప్ప, శ్రీనురెడ్డి, నర్సింలు, విఠల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**జోగిపేటలో...**

**జోగిపేట, జూన్ 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను జోగిపేటలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జోగిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని బర్త్‌డే కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం అవుతందన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు రంగ సురేష్‌గుప్త, చిట్టిబాబు, దుర్గేష్, కాంగ్రెస్ నాయకులు డాకూరి వెంకటేశం, పట్లోల్ల ప్రవీన్, కొశికె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేటలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అభిమానులు



కంగ్టిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



జోగిపేటలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు




మాట్లాడుతున్న మెద్వాన్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి

## ఘనంగా అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం

**సంగారెడ్డి టౌన్, జూన్ 19 ప్రభాతవార్త :** అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవాన్ని బుధవారం మెద్వాన్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని మెద్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాన్‌ఫోర్ట్ సోషల్ ఇన్సిట్యూట్ సహకారంతో స్థానిక మెద్వాన్‌కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు హక్కులను సాధించుకునేందుకు విలేకరుల సమావేశాలు, ర్యాలీలు, నివేదికలు నిర్వహిస్తూ ఉంటామన్నారు. ట్రేడ్ యూనియనన్ రిజిస్ట్రేషన్‌లు చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్సి కార్యదర్శి బి.రమేష్ మాట్లాడుతూ గృహ కార్మికులు ఇంట్లోని దంపతులు సాఫీగా ఉద్యోగాలు చేసుకునేందుకు ఎంతగానే తోడవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా గృహ కార్మికులకు బహుమతులు అందచేశారు. అనంతరం 150 మంది గృహ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెద్వాన్ కో-ఆర్డినేటర్ ఆర్ స్వప్న, ఎంఎ ముహజీబ్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

**మునిపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని హరిజన వాడలోగల ప్రాథమిక పాఠశాలను సిఎంఓ కె.వెంకటేశం మండల విద్యాధికారి దశరథ్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిసరాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. బడిఈడు పిల్లలు బడిలో చేరేలా చూడాలని అంగన్‌వాడీ, మహిళా సమాఖ్య, డ్వాక్రా మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రముఖులు చర్యలు తీసుకోవాలని, 100 శాతం పిల్లలు బడిలో ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శరణమ్మ, ఉపాధ్యాయులు పూర్ణిమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాంలు అందించిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, జూన్ 19, ప్రభాతవార్త:** భేల్ టౌన్‌షిప్‌లోని అభిలాష వొకేషనల్ కేంద్రంలో శిక్షణ అందుకుంటున్న 84 మంది విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి బుధవారం యూనిఫాంలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగవైకల్యంగల పిల్లలకు ఉచితంగా డ్రెస్‌లు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో అభిలాష వొకేషనల్ సెంటర్ అధ్యక్షురాలు భేల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేబి రాజు సతీమణి శాంతి రాజు, ప్రిన్సిపాల్ సరస్వతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల దశాబ్ది వనంలో వార్షికోత్సవ వేడుకలు

**కంది, జూన్ 19, ప్రభాతవార్త:** మండలంలోని చేర్యాల గ్రామ శివారులో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గత సంవత్సరం జూన్ 19న వనంలో 60 రకాల 4వేల మొక్కలునాటి ఏడాది పూర్తయిన సందర్భంగా వనంలో అధికారులు, కూలీలు బుధవారం వేడుకలను జరుపుకున్నారు. వనంలో అధికారులు కూలీలతోకలిసి కేక్ కట్‌చేసి నోటిని తీపి చేసుకున్నారు. వనంలో మరో మారు అందరు కలిసి పంచాయితీ కార్యదర్శి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, మండల పంచాయితీ అధికారి మహిందర్‌రెడ్డి, సూపరిండెంట్ వేణుగోపాల్, గురుపాదం ఎంపిఓ, ఉపాధి హామి పథకం కూలీలు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించండి-అధిక దిగుబడి పొందండి : ఎడిఎ

**మనూర్, జూన్ 19, ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ జాగ్రత్తగా యాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగబడులు పొందవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడిఎ) నూతన్ కుమార్ అన్నారు. బుధవారం బోరంచ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పత్తి చెనులను ఏఈఓ ప్రవీణ్‌తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఎ నూతన్‌కుమార్ రైతులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. పత్తి పంట ప్రస్తుతం రెండు మూడు ఆకుల దశలో ఉందని, కలుపు నివారణకు గుంటుక తోలడం, పైరితయో బ్యాక్ సోడియం మందును క్విజాలో పాప్ ఇథైల్ మందుతో కలపి ఎకరాకు 5వందల మిల్లి లీటర్ల మందు 2 వందల నీటిలో కలిపి పత్తి నాటిన 25 రోజుల వరకు కలుపు మందును పిచికారి చేయాలన్నారు. మందును ఉదయం 10 గంటలకు ముందుగా లేదా సాయంత్రం 4 గంటల తరువాత పిచికారి చేయాలన్నారు. కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా చేలలో వేయకూడదని, పంట అడుగులో కాంప్లెక్స్ ఎరువులు, లేదా డిఏపి మందును వినియోగించుకోవాలన్నారు. యూరియా పొటాష్ ఎరువులను పై పాటుగా 15 నుంచి 20 కిలోల మాత్రమే వినియోగించుకోవాలన్నారు. పదును ఉన్నప్పుడే ఎరువులు వేయాని, అన్ని కంపెనీల డీఏపి ఒకే విధంగా పని చేస్తాయన్నారు. భూముల్లో భాస్వరము అధికంగా ఉన్నందున బాస్వరము ఇచ్చే ఎరువులను తగ్గించుకోవాలన్నారు.

## రైతుకు విత్తన బిల్లు ఇవ్వాలి

**చిన్నశంకరంపేట, జూన్ 19, ప్రభాతవార్త:** రైతులు కొనుగోలుచేసిన విత్తనాలకు దుకాణ యజమానలు విధిగా బిల్లులు ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాలను ఆయన తనిఖి చేశారు. ఆయన మాట్లాడుతూ రోజువారి క్రయ విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్‌లో నమోదు చేయాలని, రైతులకు కొనుగోలుకు సంబంధించిన బిల్లులను ఇచ్చి, సంతకాలు తీసుకోవాలన్నారు.

## ఎరువుల విత్తనాలు అందుబాటులో ఉంచాలి

**చిన్నశంకరంపేట, జూన్ 19, ప్రభాతవార్త:** సాగుకు పరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయాదికారి విజయనిర్మల అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిధి జంగరాయి, మదూరు, చిన్నశంకరంపేటలోని సొసైటి కేంద్రాలను ఆమె తనిఖీ చేసి, ఎరువులు విక్రయిస్తున్న తీరును తెలుసుకోవడంతో పాటు, రికార్డులను పరిశీలించారు. ఎ అనంతరం మండలంలోని వివిధ విత్తన దుకానాలను పరిశీలించారు. దుకాణ యజమానులకు పలుసూచనలు చేశారు. రైతులు తీసుకున్న ఎరువులకు రశీదులను తీసుకోవాలని, రైతుల సంతకాలను దుకాణ యజమానులు తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతులు లేని విత్తనాలు అమ్మినా, విడి విత్తనాలు అమ్మినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా పంట పూర్తయ్యే వరకు రశీదులను భద్రపర్చుకోవాలని తెలిపారు. ఆమె వెంట ఏఈవోలు శ్రీనివాస్‌లు, మౌనికలు ఉన్నారు.

## నేడు నులిపురుగు నివారణ దినోత్సవం

**ఝరాసంగం, జూన్ 19, ప్రభాతవార్త:** 19 సంవత్సరాలలోపు వారు ఈ నెల 20వ తేదీన నిర్వహించే నులిపురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నులిపురుగు నివారణ టాబ్లెట్‌ను వేసుకోవాలని ఝరాసంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమ్య సూచించారు. 20వ తారీఖున మాత్రలు వేసుకోవడంలో విఫలం అయితే ఈ నెల 27వ తేదీ వరకు మాపప్ డే నిర్వహించడం జరగుతుందన్నారు. నులిపురుగుతో కలిగే అనర్థాలను వివరించారు. 20వ తేదీ నుంచి 27వ తారీఖు వరకు ప్రతి ఒక్కరు 2 సంవత్సరాల లోపు చిన్నారులు సగం మాత్ర, రెండు నుంచి 5 సంవత్సరాల లోపు వారు ఒక మాత్ర టేబుల్ స్పూన్‌లో నలిపి నీళ్లలో కలిపి తాగాలన్నారు. 5 నుంచి 19 సంవత్సరాల వారు నులిపురుగు మాత్రను మింగి మంచి నీరు సేవిస్తే నులిపురుగు చనిపోవడం జరుగుతుందన్నారు.

## డివైడర్‌ను ఢీకొని యువకుడి మృతి

**కొల్చారం, జూన్ 19 ప్రభాతవార్త:** తాగిన మైకంలో బైక్ నడిపిస్తూ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో ఏడు పాయలకు వెళ్లేదారిలో బుధవారం జరిగింది. కొల్చారం పోలీసుల కథనం ప్రకారం... పాపన్నపేట మండలం కోడిపాక గ్రామానికి చెందిన పెద్దపులి బాబు (38) ఏడుపాయలలోని టెంట్‌హౌజ్‌లో కూలీగా పనిచేస్తున్నట్లు తెలి పారు. మధ్యాహ్నం పోతంశెట్టిపల్లి వెళ్తానంటూ బైక్‌పై ఏడుపాయల నుండి బయలుదేరినట్లు తెలిపారు. వైన్ ముందుకు రాగానే అదుపు తప్పిన బైక్ ఏడుపాయలకు వెళ్లే రోడ్డు మధ్యంలో డివైడర్‌ను బలంగా ఢీకొట్టినట్లు తెలి పారు. దీంతో పెద్దపులి బాబు తలకు తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతునికి భార్య ఉన్నప్పటికీ కొంత కాలంగా దూరంగా ఉంటున్నట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.